



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

బుధవారం 7 మే 2025 - పేజీలు 8

తల్లికి వందనం పథకాన్ని ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలోనే అమలు చేయాలని కూటమి సర్కార్ నిర్ణయించింది. దీనిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇప్పటికే పలు సార్లు ప్రకటించారు. దీనిపై విధి విధానాలను రూపొందించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు 70% హాజరుతో పాటు, తెల్ల రేషన్ కార్డ్, కలిగి ఉండాలి. 300 యూనిట్ల కరెంటు ఉంటే ఈ పథకం వర్తిస్తుందా? అనే విషయంలో అధికారులు తర్జనభర్జన పడుతున్నారు. అంతేకాకుండా తల్లుల ఖాతాల్లో వేసే రూ.15 వేలను రెండు విడతలగా వేయాలా? లేదా ఒకే విడతలో వేయాలా అనే విషయంలో కూడా అధికారులు తర్జనభర్జనలు బడ్జెట్ లో పెట్టిన నిధులు వాటిని బట్టి దీనిపై నిర్ణయం తీసుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు భావిస్తున్నారు.కారు వున్నా, ఐటీ రిటర్న్ వేస్తున్నా ఈ పథకం వర్తిస్తుందో లేదో కూడా ప్రభుత్వం స్పష్టం చేయాల్సి ఉంది. గత వైకాపా ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమ్మ దీవెన పథకానికి పలు నిబంధన విధించడం వల్ల అనేకమంది విద్యార్థులు దీనికి దూరమయ్యారని ఆరోపణలు వచ్చాయి. దీనిపై కూటమి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి....

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

## తల్లికి వందనంపై...

# సర్కార్ కసరత్తు..!



- పాఠశాలలు పునః ప్రారంభం నాటికి అమలు
- విధి విధానాలు రూపొందించే దిశలో అధికారులు
- 300 యూనిట్లు కరెంటు బిల్లు వస్తే పథకం వర్తిస్తుందా?
- కుటుంబంలో చదువుకుంటున్న చిన్నారులందరికీ వర్తిస్తుందా?

ఏపీ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఒకటైన "తల్లికి వందనం" అమలుపై కసరత్తు చేస్తోంది. ఇందుకు సంబంధించి విధి విధానాలను ఖరారు చేయాలని అధికారులను ఆదేశించింది. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తల్లికి వందనం పథకాన్ని చంద్రబాబు ప్రకటించారు. అయితే అప్పటికే ఈ పథకాన్ని నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యాధీన పేరుతో తల్లుల ఖాతాల్లో నగదు జమ చేశారు. అయితే చంద్రబాబు ఎన్నికల మ్యానిఫెస్టోలో ఒక కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు చదువుకుంటే వారందరికీ తల్లివందనం పథకం అమలు చేస్తామని ప్రకటించారు. అప్పట్లో ఈ పథకం మిగతా 3వ పేజీలో

## గుంటూరులో విచ్చలవిడిగా..

- అనుమతులు ఒకచోట.. క్లాసులు మరోచోట..
- అనుమతి లేకున్నా పాఠశాలల మాటున పలు రకాల వ్యాపారాలు
- నిబంధనలను తుంగలో తొక్కుతున్న ప్రయివేట్ స్కూల్స్ యాజమాన్యాలు
- పట్టించుకోని జీఎస్టీ, ఆదాయ పన్నుల శాఖ అధికారులు

# సమ్మర్ క్లాసులు

గుంటూరు నగరం విద్యా కేంద్రానికి నిలయంగా మారింది. విద్యార్థుల తల్లిదండ్రులు ఆశించే ర్యాంకులు పంట పండించే రాజధాని గాను మరింది. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆశిస్తున్న మేరకు ర్యాంకు సాధించాలంటే విద్యార్థుల మానసిక స్థితితో పనిలేకుండా వారిని ర్యాంకులు సాధించే యంత్రాలుగా ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలు మారుస్తున్నాయి. విధివిగా ర్యాంకులు వస్తుండడంతో విచ్చలవిడిగా ప్రైవేట్ స్కూల్స్ వెలుస్తున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండానే స్కూల్స్ కొన్ని నడుపుతున్నారు. మరికొన్నిచోట్ల అనుమతులు ఒక్కచోట.... అదనపు తరగతుల మరోచోట నిర్వహిస్తూ అధికారుల కళ్ళకు నోట్ల కట్టలతో గంతలు కట్టి విచ్చలవిడిగా నల్లధనాన్ని అర్జిస్తున్నారు. ఇదేంటని ప్రశ్నించాల్సిన అధికారులు, అప్పుడప్పుడు తనిఖీలు నేర్పించాల్సిన అధికారులు, తప్పులను ఎత్తి చూపించాల్సిన అధికారులు వారి విధులను మర్చిపోయారు. నామ మాత్రపు తనిఖీలతో మమా అనిపిస్తున్నారు. ఇలా అనుమతి లేని స్కూల్స్ విద్యార్థుల పాలిట శాపంగా మారుతున్నాయి..

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



గుంటూరు నగరంలో సుమారు 250 పైగా ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ స్కూల్స్, హై స్కూల్స్ ఉన్నాయి. ఇవి కాక దాదాపు 20 వరకు ప్లే స్కూల్స్ కూడా ఉన్నాయి. కార్పోరేట్ విద్యాసంస్థలు మరో 10 వరకు ఉంటాయి. ఈ పాఠశాలలోనే కొన్ని హనుమంతులను లేకుండా ఒకే అడ్రస్తో రెండు చోట్ల తరగతి గదులు నిర్వహిస్తూ కొన్ని పాఠశాలల యాజమాన్యాలు విద్యాశాఖ అధికారులను మచ్చిక చేసుకుని అనుమతులు లేకుండా కొనసాగిస్తున్నారు.. నిబంధనల ప్రకారం ముందస్తుగా జిల్లా విద్యాశాఖ అధికారి లేదా సంబంధిత మండల విద్యాశాఖ అధికారి అనుమతి పొందాల్సి ఉంటుంది. అధికారుల పరిశీలన అనంతరం అనుమతి మంజూరు చేస్తారు. కానీ నిబంధనలు ఏమీ లేకుండానే నివాస భవనాలను, అపార్ట్మెంట్లను ఎంపిక చేసుకొని కొందరు ప్లే స్కూల్స్ ను, ప్రైమరీ స్కూల్స్, అప్పర్ ప్రైమరీ స్కూల్స్, హై స్కూల్స్ ను నిర్వహిస్తున్నారు. ఒక్కొక్క తరగతిలో, 40 నుంచి 70 మంది వరకు విద్యార్థులు ఉంటున్నారు. గుంటూరు నగరంలో బ్రాడీపేట, అరండల్ పేట, ఆర్టీసీ కాలనీ, నల్లపాడు, హౌసింగ్ బోర్డు, బొంగరాదు వీడు స్వర్ణ భారతి నగర్, అనేకచోట్ల అద్దె తక్కువకు వస్తాయనే ఉద్దేశంతో శిథిలావస్థలో మిగతా 3వ పేజీలో

## పేదల కాలనీల రూపురేఖలు మారుస్తాం

- కబాడీగూడెంలో పర్యటించిన ఎమ్మెల్యే
- శానిటేషన్, మంచినీటి సరఫరా, విద్యుత్ సక్రమంగా ఉండాలని అధికారులకు ఆదేశం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

పేద, బడుగు, బలహీన వర్గాలు నివసించే ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. మంగళవారం స్థానిక సుద్దపల్లి డొంక 5వ లైన్ ఎక్స్ టెన్షన్ కబాడీగూడెంలో ఎమ్మెల్యే పర్యటించారు. ఆయా ప్రాంతాల్లోని ప్రతి వీధిని పరిశీలించి స్థానికులతో మాట్లాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా శానిటేషన్, మంచినీటి సరఫరా, విద్యుత్ స్తంభాలు వంటి సమస్యలపై అధికారులు ఎమ్మెల్యేకు విన్నవించారు. ఈ సందర్భంగా ప్రతి వీధిలోకి వెళ్లిన ఎమ్మెల్యే కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు ఒరిగి ఉండడం, వైర్లు అస్తవ్యస్తంగా ఏర్పాటు చేయడం గమనించి సంబంధిత అధికారులను సన్నితంగా మందలించారు. ఈ ప్రాంతాలలో గత ఐదు సంవత్సరాలుగా తట్ట మట్టి కూడా వేయలేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత సీసీరోడ్లు నిర్మించామని తెలిపారు. ఇంకా అవసరమైన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ 50 ఏళ్ల చరిత్ర కలిగిన కబాడీగూడెం రూపు రేఖలు మార్చేందుకు పని చేస్తున్నామని తెలిపారు ఈ ప్రాంత ప్రజలు చిన్నచిన్న పనులు చేసుకొని జీవనం కొనసాగిస్తుంటారని, వీరికి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యతగా తమపై ఉందని పేర్కొన్నారు. ఈ క్రమంలో వారి వద్దకే వచ్చి స్వయంగా సమస్యలను ఆలకిస్తున్నానని, ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తానని వెల్లడించారు. కార్యక్రమంలో వార్డు ప్రెసిడెంట్ వహీద్, కార్పొరేటర్ శంకూరి శ్రీను, సూర్య శ్రీను, అచ్చిరెడ్డి, బాజీ, కలాం తదితరులు పాల్గొన్నారు.

## చౌక దుకాణాలను పరిశీలించిన విజిలెన్స్ అధికారులు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ముప్పాళ్ళ మండలం బొల్లవరం, దమ్మాలపాడు గ్రామాల్లో మంగళవారం చౌక ధరల దుకాణాలను తనిఖీ చేశారు. రేషన్ సరుకులను సరిగా ప్రజలకు పంపిణీ చేయాలని, ఏవైనా అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని డీలర్లను హెచ్చరించారు. అదేవిధంగా సత్తెనపల్లి టౌన్‌లోని ఎంఎల్ఎస్ పాయింట్‌లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ ఇన్స్పెక్టర్ పి. శివాజీ, సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుండి కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు

**రేషన్ కార్డుల జారీపై మంత్రి క్లారిటీ**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రేషన్ కార్డులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి సరెండర్ చేసేందుకు అవకాశం ఉంది అని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. వేరే ప్రాంతానికి వలస వెళితే రేషన్ కార్డులను సరెండర్ చేయొచ్చని సూచించారు. ఇక, కొత్త రేషన్ కార్డులని స్మార్ట్ కార్డు తరహాలో ఇస్తున్నాం అని తేల్చి చెప్పారు. కొత్త డిజైన్ చేసి రేషన్ కార్డు ఇస్తున్నాం.. కొత్త రేషన్ కార్డులో క్యూ ఆర్ కోడ్ ప్రధానం కానుంది.. క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే వివరాలు అన్ని అందుబాటులో ఉంటాయని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. అయితే, గ్రామ వార్డ్ సచివాలయంలో కొత్త రేషన్ కార్డు కోసం వివరాలు నమోదు చేసుకోవాలి అని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల చెప్పారు. జూన్ లో అందరికి కొత్త రేషన్ కార్డులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అలాగే, రాష్ట్రంలో అకాల వర్షాలతో నష్టపోయిన పంట వివరాలు రేపు మాధాహ్నం వరకు వస్తాయని పేర్కొన్నారు. ఇక, రేపు సీఎం చంద్రబాబు దగ్గర పంట నష్టంపై సమీక్ష సమావేశం జరగనుంది.. తడిసిన ధాన్యం ఖచ్చితంగా కొనుగోలు చేసేలా ఆదేశాలు ఇచ్చాం.. దీపం 2 పథకంలో కోటి 50 లక్షల 19 వేల 303 గ్యాస్ సిలండర్లు ఇప్పటి వరకు కూటమి ప్రభుత్వం అందించిందన్నారు. దీంతో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ స్కూళ్లల్లో సన్న బియ్యంతో భోజనం పెట్టెలా ఏర్పాట్లు చేస్తున్నామని నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

# బంజారా ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలు పరిష్కరిస్తా

**ఎమ్మెల్యే గళ్ళా మాధవి**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 43వ డివిజన్ సుగాలి కాలనీలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి, కార్పొరేటర్ కొమ్మినేని కోటేశ్వరరావు తో కలిసి మంగళవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా బంజారా ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. దీర్ఘకాలికంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వచ్చారు. అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మీడియాతో మాట్లాడుతూ సుగాలి కాలనీలో పర్యటించడం జరిగింది. తహసీల్దార్, ప్లానింగ్ సర్వేయర్ మరియు ఇతర అధికారులతో కలిసి పర్యటించడం జరిగింది. ప్రధానంగా సుగాలి కాలనీ ప్రజలు తమకు బి ఫామ్ పట్టాలు కావాలని, అదేవిధంగా కమ్యూనిటీ హాల్ కావాలని కోరారు. ఇళ్ల పట్టాలు విషయం అధికారులతో చర్చించగా అవి దేవాదాయ శాఖకు చెందిన భూములుగా ఉన్నాయని చెప్పారు. గతంలో ఈ భూములు రికార్డులోకి రానప్పుడు కొంతమంది పట్టాలు పొందారన్నారు. గతంలో కొంతమంది ఎన్నికల ముందు వారికి పట్టాలు ఇప్పిస్తామని వారిని మభ్య పెట్టటం జరిగిందని, వారందరికీ న్యాయం చేయటానికి దేవాదాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకొని వెళ్ళి ఈ సమస్యను పరిష్కరించటానికి కృషి చేస్తానని హామీనివ్వటం జరిగింది. అదే విధంగా ప్రాంతంలో వాగు ఆక్రమణలకు గురైందని గుర్తించడం జరిగింది. ఈ ప్రాంతంలో ప్రవహించే కాలువను ఆక్రమించేయటం వలన ఈ ప్రాంతంలో తీవ్రంగా వరదలు వచ్చాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి ఈ కాలువ మీద ఆక్రమణలు తొలగించి విస్తరణ చేపట్టడానికి అవసరమయిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆదేశించటం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయి, శివ నారాయణ,మూల్పూరి పేరయ్య, తల్లాం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నగర మేయర్ గుంటూరు అభివృద్ధికి బాటలు వేయాలి

**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర నాని అందరి వాడిగా మంచి పేరు తెచ్చుకుని గుంటూరు అభివృద్ధికి బాటలు వేయాలని ఏపీ ఆంధ్రప్రదేశ్ హజ్ కమిటీ చైర్మన్ హసేన్ భాష పేర్కొన్నారు. గుంటూరు నగర పాలక సంస్థ లోని మేయర్ కార్యాలయం లో మంగళవారం నగర మేయర్ కోవెలమూడి రవీంద్రని ఏపీ ఆంధ్రప్రదేశ్ హజ్ కమిటీ చైర్మన్ హాజీ హసన్ భాష మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఏపీ ఆంధ్రప్రదేశ్ హజ్ కమిటీ చైర్మన్ హసేన్ భాషని ఘనంగా సత్కరించి మేయర్ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పలు డివిజన్ కార్పొరేటర్లు షేక్ ఖాజా మోహినిద్దీన్ చిష్టీ షేక్ మీరావలి ఈరి సాయి మైనార్టీ నాయకులు మీరావలి జానీ ముస్తాక్ తదితరులు పాల్గొన్నారు



# రాజధాని గుంటూరును సుందరంగా తీర్చిదిద్దాలి

- పారిశుధ్య పనులు పక్కాగా నిర్వహించాలి
- అధికారుల సమీక్షలో మేయర్ కోవెలముడి, కమిషనర్ శ్రీనివాసులు

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్**



గుంటూరు నగరంలో పారిశుధ్య పనులు పక్కాగా నిర్వహించాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. మంగళవారం నగర కమీషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి కౌన్సిల్ సమావేశమందిరం నందు నగరంలో పారిశుధ్య పనుల నిర్వహణ పై సచివాలయ ఎన్విరాన్మెంట్ ఎమినిటి కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశం నందు మేయర్ మాట్లాడుతూ గుంటూరు నగరం అమరావతి రాజధాని ప్రాంతంలో భాగంగా ఉన్నందున రాజధాని ప్రాంతానికి ఎంతో మంది వివిధ పనుల పై వస్తుంటారని, వారు గుంటూరు నగరం మీదుగా వచ్చే అవకాశం ఉంటుందని, వారు గుంటూరు నగరానికి వచ్చే సందర్భంలో పారిశుధ్యం బాగా లేకపోతే గుంటూరు కార్పోరేషన్ కు చెడ్డ పేరు వస్తుందని, కావున కార్యదర్శులు, శానిటరీ ఇన్స్పెక్టర్లు తమ డివిజన్ల పరిధిలో తిరుగుతూ పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తూ పారిశుధ్య పనులు నిర్వహించాలన్నారు. అంతేకాక రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా గుంటూరు నగరం పై ప్రత్యేక ద్రుష్టి సారించి, నగరాభివృద్ధికి సహకారాలు అందిస్తున్నారన్నారు. కార్యదర్శులకు, శానిటరీ ఇన్స్పెక్టర్లకు పారిశుధ్య పనుల నిర్వహణలో సమస్యలేమైనా ఉంటె తమ ద్రుష్టికి తీసుకురా వాలని, వాటిని వెంటనే పరిష్కరిస్తామన్నారు. సమావేశం నందు కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి కాలం దృష్ట్యా పారిశుధ్య కార్మికులను దృష్టిలో పెట్టుకొని ఉదయం 5 గంటల నుండి 11 గంటల వరకు, మధ్యాన్నం 3.30 గంటల నుండి 6 గంటల వరకు సమయాన్ని నిర్దేశించుట జరిగిందన్నా రు. నగరంలో పారిశుధ్యం ఇంప్రూవ్ కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, చాలా ప్రాంతాలలో పారిశుధ్య పనుల నిర్వహణలో పిర్యాదులు అందుతున్నాయని, విధుల యందు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి రోజు ఉదయం డోర్ టు డోర్ చెత్త సేకరణ, రోడ్ల స్వీపింగ్ చేయాలనీ, మధ్యాన్నం పూట కాలువలు క్లీనింగ్, గ్యాంగ్ వర్క్ పెట్టి పారిశుధ్య పనులు నిర్వహించాలన్నారు. అంతేకాక నైట్ శానిటేషన్ పక్కాగా నిర్వహించాలని, కల్వర్టులు ఉన్న ప్రాంతాలలో తప్పనిసరిగా మెష్ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశంలో సి.యమ.ఓ.హెచ్ డాక్టర్ అమృతం, యస్.ఈ నాగమల్లెస్వర రావు, ఈ.ఈ లు సుదరరామి రెడ్డి, కోటేశ్వర రావు, యస్.యస్ లు, ఎ.ఈ లు శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.గుంటూరు నగరంలో పారిశుధ్య పనులు పక్కాగా నిర్వహించాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. మంగళవారం నగర కమీషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి కౌన్సిల్ సమావేశమందిరం నందు నగరంలో పారిశుధ్య పనుల నిర్వహణ పై సచివాలయ ఎన్విరాన్మెంట్ ఎమినిటి కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశం నందు మేయర్ మాట్లాడుతూ గుంటూరు నగరం అమరావతి రాజధాని ప్రాంతంలో భాగంగా ఉన్నందున, రాజధాని ప్రాంతానికి ఎంతో మంది వివిధ పనుల పై వస్తుంటారని, వారు గుంటూరు నగరం మీదుగా వచ్చే అవకాశం ఉంటుందని, వారు గుంటూరు నగరానికి వచ్చే సందర్భంలో పారిశుధ్యం బాగా లేకపోతే గుంటూరు కార్పోరేషన్ కు చెడ్డ పేరు వస్తుందని, కావున కార్యదర్శులు, శానిటరీ ఇన్స్పెక్టర్లు తమ డివిజన్ల పరిధిలో తిరుగుతూ పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తూ పారిశుధ్య పనులు నిర్వహించా లన్నారు. అంతేకాక రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా గుంటూరు నగరం పై ప్రత్యేక ద్రుష్టి సారించి, నగరాభివృద్ధికి సహకారాలు అందిస్తున్నారన్నారు. కార్యదర్శులకు శానిటరీ ఇన్స్పెక్టర్లకు పారిశుధ్య పనుల నిర్వహణలో సమస్యలేమైనా ఉంటె తమ ద్రుష్టికి తీసుకురా వాలని, వాటిని వెంటనే పరిష్కరిస్తామన్నారు. సమావేశం నందు కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి కాలం దృష్ట్యా పారిశుధ్య కార్మికులను దృష్టిలో పెట్టుకొని ఉదయం 5 గంటల నుండి 11 గంటల వరకు, మధ్యాన్నం 3.30 గంటల నుండి 6 గంటల వరకు సమయాన్ని నిర్దేశించుట జరిగిందన్నారు. నగరంలో పారిశుధ్యం ఇంప్రూవ్ కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, చాలా ప్రాంతాలలో పారిశుధ్య పనుల నిర్వహణలో పిర్యాదులు అందుతున్నాయని, విధుల యందు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటా మన్నారు. ప్రతి రోజు ఉదయం డోర్ టు డోర్ చెత్త సేకరణ, రోడ్ల స్వీపింగ్ చేయాలనీ, మధ్యాన్నం పూట కాలువలు క్లీనింగ్, గ్యాంగ్ వర్క్ పెట్టి పారిశుధ్య పనులు నిర్వహించాలన్నారు. అంతేకాక నైట్ శానిటేషన్ పక్కాగా నిర్వహించాలని, కల్వర్టులు ఉన్న ప్రాంతాలలో తప్పనిసరిగా మెష్ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశంలో సి.యమ.ఓ.హెచ్ డాక్టర్ అమృతం, యస్.ఈ నాగమల్లెస్వర రావు, ఈ.ఈ లు సుదరరామి రెడ్డి, కోటేశ్వర రావు, యస్.యస్ లు, ఎ.ఈ లు శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు

# టెన్త్ టాపర్స్‌ను అభినందించిన కలెక్టర్

## జిల్లా పరిషత్, ప్రభుత్వ పాఠశాలలో 580 పైగా మార్కులు సాధించడానికి అభినందన







**గుంటూరు, మేజర్ న్యూస్** : 2026 ఎస్ ఎస్ సి పరీక్షల్లో గుంటూరు జిల్లాను మొదటి స్థానంలో నిలిపేలా విద్యాశాఖాధికారి , ప్రభుత్వ, మున్సిపల్ , జెడ్పీ , సంక్షేమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ కోరారు. మంగళవారం సాయంత్రం కలక్టరేట్ లోని ఎస్. ఆర్. శంకరన్ హాల్‌లో ఎస్ ఎస్ సి – 2025 పరీక్షల్లో 580 మార్కులకు పైబడి సాధించిన విద్యార్దులకు నిర్వహించిన అభినందన సభలో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ, డిఇఓ సి.వి.రేణుక పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివి 600 లకు 580 పైబడి మార్కులు సాధించిన 34 మంది విద్యార్దులకు అభినందనలు తెలియజేస్తున్నా నన్నారు. విద్యార్ది దశలో పదవ తరగతి చాలా కీలకమని, దీనిని జయించిన వారు ఏమి చేయాలి అనేది నేర్చుకోవాలని, మీకంటూ ఒక లక్ష్యం వుండాలని, మీ భవిష్యత్తును మీరే నిర్ణయించు కోవాలన్నారు. ఏదైనా ఒక పెద్ద స్థాయికి వెళ్లాలనే లక్ష్యం పెట్టుకోవాలని, దానిని మనం అనుకుంటేనే సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్ది దశ నుండి ఐ ఏ ఎస్ వరకు చదువులో తన అనుభవాలను విద్యార్దులతో పంచుకున్నారు. గత మూడు సంవత్సరాల నుండి జిల్లాలో పదవ తరగతి పరీక్షలో చాలా వెనుకబడి వుందని, 2024 లో 16 వ స్థానంలో వున్న మనం, 2025లో 4వ స్థానం సాధించడం జరిగిందని , వచ్చే సంవత్సరం జిల్లాను మొదటి స్థానంలోకి తీసుకువచ్చేలా కృషి చేయాలని విద్యా శాఖఅధికారు లకు సూచించారు. ఈ ఫలితాలు రావడానికి కృషి చేసిన తల్లితండ్రులకు , ప్రధానో పాధ్యాయులకు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా నన్నారు. సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ మాట్లాడుతూ కష్టపడి చదివితే ఎటువంటి లక్ష్యాన్ని అయిన సాధించవచ్చని, ప్రైవేట్, కార్పరేట్, టెక్నో స్కూల్స్ కంటే కేవలం మనం వెళ్ళే స్కూల్స్ లో ఉపాధ్యాయుల సహకారంతో చదివితే ఏదైనా సాధించవచ్చన్నారు. ఈ రోజుల్లో ఏది అసాధ్యం కాదన్నారు. మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే వుందని, విద్యాశాఖాధికారులు మరింత ప్రతిభను కనబరిచేలా కృషి చేయాలన్నారు. జిల్లా విద్యా శాఖ అధికారి సి. వి.రేణుక మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎస్ ఎస్ సి –2025 పరీక్షలో 88.53 శాతంతో గుంటూరు జిల్లా రాష్ట్ర స్థాయిలో నాల్గవ స్థానంలో నిలిచిందన్నారు. జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించి రైటింగ్ , స్లీప్ టెస్ట్ లు నిర్వహించడం జరిగిందన్నారు. దాతల సహాయంతో విద్యార్దులకు స్నాక్స్ అందించడం జరిగిందని , దాని పర్యావసానమే రాష్ట్రంలో ఏ. పి రెసిడెన్షియల్ స్కూల్స్‌లో 79 శాతం, ప్రభుత్వ పాఠశాలల్లో 88.53 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని, ఉత్తీర్ణులు అయిన వారిలో అబ్బాయిల కంటే అమ్మాయిలే ఎక్కువ శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. జిల్లాలో ప్రభుత్వ పాఠాశాలల్లో పది వేల మంది విద్యార్దులకు గాను 1450 మందికి 500 మార్కులు పైగా సాధించడం జరిగిందని, 580 నుండి 592 వరకు 34 మంది సాధించారన్నారు. అనంతరం 580 పైబడి మార్కులు సాధించిన విద్యార్దులను, ఉపాధ్యాయు లను, తల్లితండ్రులకు బొకే అందించి శాలువాతో సన్మానించి జ్ఞాపికగా వింగ్స్ ఆఫ్ ఫైర్ పుస్తకాన్ని, సర్టిఫికేట్, పెన్ను ను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ కే. వెంకట రెడ్డి, ఉప విద్యాశాఖాధికారులు ఏసురత్నం, శాంత కుమారి, యంఇఓ ఖుర్దూస్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ ఖాసీం, ఉపాధ్యా యులు, విద్యార్దులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

# గుంటూరులో విచ్చలవిడిగా సమ్మర్ క్లాసులు

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న భవనాలను తీసుకొని ప్లే స్కూల్ కొనసాగి స్తుండగా, మరికొన్ని చోట్ల ఇరుకైన గదులలోనే అత్యధికంగా ఎక్కువ మంది విద్యార్థులను కూర్చోబెట్టి విద్య బోధన చేస్తున్నారు. ఎండా కాలంలో వేసవి సెలవులు ఇచ్చినప్పటికీ కొన్ని పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల మానసిక ఉల్లాసానికి అవకాశం ఇవ్వకుండా , వారి స్వేచ్ఛను హరిస్తూ ర్యాంకుల పేరుతో అదనపు క్లాసులు నిర్వహిస్తున్నారు. ర్యాంకుల కోసం కొందరు తల్లిదం డ్రులు పాఠశాల యాజమాన్యాలు చెప్తే కండిషన్లకు ఒప్పుకుంటున్నారు. పాఠశాలలు యాజ మాన్యాలు చెప్పినట్లుగానే అధికారులు తలలాడిస్తున్నారు.

**విద్యార్థుల ఆటపాటలకు స్థలాలు ఎక్కడ...?**

గుంటూరు నగరంలో ఉన్న అనేక పాఠశాలలలో విద్యార్థులు మానసికల్లా దానికి అవసరమైన ఆటపాటల నిమిత్తం ప్రత్యేకంగా పిఈటి మాస్టర్లు లేకపోవడం ఒక అంశం అయితే... స్థలాలు లేకపోవడం మరో పెద్ద సమస్యగా మారింది. పాఠశాలలకు అనుమతులు తీసుకునే సమయంలో కొందరు పాఠశాలల యాజమాన్యాలు ఆయా పరిసర ప్రాంతాలలో ఉన్న ఖాళీ స్థలాలను లీజుకు తీసుకున్నట్లుగా చూపించి ఆ తర్వాత ఆ లీజు డీలర్లను క్యాన్సర్ చేసుకున్నట్లుగా విశ్వసినీ సమాచారం. ఆట స్థలాలు లేకపోతే పాఠశాలలకు అనుమతులు ఇవ్వాలని కారణంతోనే ఇటువంటి డూప్లికేట్ అగ్రిమెంట్లు పుట్టిస్తున్నట్లుగా తెలిసింది. వాస్తవాలు విద్యాశాఖ అధికారులకు తెలిసినప్పటికీ పట్టించుకోవడం లేదు. ఈ ఏడాది ప్రారంభంలోనైనా ఇటువంటి అనుమతులు లేని పాఠశాలలపై కఠిన చర్య తీసుకుంటారని ఆశిద్దాం.

**అనుమతులు లేని పాఠశాలలు గుర్తింపుకు చెర్రీ లేవి..?**

నగరంలో ఒకచోట అనుమతులు తీసుకుని మరోకచోట అదనపు క్లాస్ లో నిర్వహించే పాఠశాలలను గుర్తింపునకు జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని తెలుస్తోంది. కొత్తగా జిల్లా విద్యాశాఖ అధికారిగా వచ్చిన అధికారిని ఇప్పటివరకు ఆ దిశగా ఆలోచన కూడా చేయలేదని అందుకు వారి పక్కనే ఉన్న సలహాదారులే కారణమని తెలుస్తోంది. అనుమతులు లేని పాఠశాలలు ఉన్నాయని పత్రికలలో పలు కథనాలు వెలువడినప్పటికీ, సక్రమంగా మౌలిక సదుపాయాలు లేని పాఠశాలలపై ఫిర్యాదులు వచ్చిన కిందిస్థాయి అధికారులు మామూళ్లు తీసుకుని జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి వెళ్ళ నీయకుండా ఆపుతున్నారనే విమర్శలు ఉన్నాయి.

**పాఠశాల మాటున పలు వ్యాపారాలు..?**

గుంటూరు నగరంలోని దాదాపు అన్ని పాఠశాలల లోనూ విద్యార్థులకు విద్యాబోధనతోపాటు వారి అవసరాలను గుర్తించి, ఒత్తిడి చేసి విద్యార్థుల తల్లిదండ్రుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని పలు రకాల వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. పాఠశాలలో విద్యా బోధన మాత్రమే జరగాల్సి ఉంది. మిగిలిన వ్యాపారాలకు వేరే ప్రదేశాలలోనే ప్రభుత్వ అనుమతులు తీసుకొని వారి కార్యకలాపాలు కొనసాగించవచ్చు. ప్రభుత్వ నిబంధనలకు నీళ్లొదిలిన విద్యాశాఖ అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి రావలసిన జీఎస్టీ, సి ఎస్ టి లతో పాటు ఇన్కమ్ టాక్స్ లను కూడా ఆధారాలు దొరకకుండా పలు ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలకు సహకరిస్తున్నారు. ఇటువంటి వ్యాపారులు చేయడం చట్టబిరుద్ధం. ఇటువంటి వ్యాపారాలు చేసే వారి పట్ల విద్యాశాఖ అధికారులు కఠినంగా వ్యవహరించాల్సి ఉంది. సంబంధిత ప్రభుత్వ సంస్థలకు అవసరమనుకుంటే ఆయా పాఠశాలలో జరిగే వ్యాపారాలపై ఫిర్యాదులు కూడా చేయాల్సి ఉంది. ఇవేమీ విద్యాశాఖ అధికారుల కళ్ళకు కనిపించడం లేదు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండే అనుమతులు లేని పాఠశాలల పైన, కనీస మౌలిక వసతులు లేని పాఠశాలల పైన, పాఠశాల మాటున బట్టల వ్యాపారం బూట్ల వ్యాపారం టై ల వ్యాపారం, నోట్ బుక్ ల వ్యాపారం నిర్వహించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఆశిద్దాం.

# తల్లికి వందనంపై సర్కార్ కసరత్తు,!

(మొదటి పేజీ తరువాయి)

బాగుందని అనిపించినా అమలు ఎలా సాధ్యమనే దానిపై పెద్ద ఎత్తున తర్జనభజన సాగింది. తల్లికి వందనం పథకం కింద ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ వర్తింప చేస్తారా? లేదా కేవలం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పరిమితం చేస్తారా? అనే విషయంలో కూడా ప్రభుత్వంలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేయడంపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా తాజాగా మరో హామీని నెరవేర్చేందుకు సిద్ధమైంది. ఈ మేరకు “తల్లికి వందనం” పథకంపై ముఖ్యమంత్రి చంద్రబాబు శుభవార్త చెప్పారు. ఈ నెలలోనే తల్లికి వందనం పథకాన్ని ప్రారంభిస్తామని ప్రకటించారు! అవును.. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఒకటైన “తల్లికి వందనం” అమలుపై కసరత్తు చేస్తోంది. ఇప్పటికే ఈ పథకం కోసం బడ్జెట్ లో నిధులు కేటాయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో.. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ రూ.15 వేలు చొప్పున ఇస్తామని చంద్రబాబు వెల్లడించారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభంలోపే తల్లుల ఖాతాల్లో తల్లికి వందనం నిధులు జమ చేస్తామని ఇప్పటికే ప్రభుత్వం పలుమార్లు స్పష్టం చేసింది. శ్రీకాకుళం జిల్లాలోని మత్స్యకార భరోసా విడుదల సందర్భంగా చంద్రబాబు ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. అయితే.. రూ.15 వేలు ఒక్క ఇనస్టాల్ మెంట్ లోనే ఇవ్వాలా లేక రెండు ఇన్ స్టాల్ మెంట్స్ లో ఇవ్వాలా అనేది ఆలోచన చేస్తున్నట్లు వెల్లడించారు! వాస్తవానికి.. 2025–26 బడ్జెట్ లో తల్లికి వందనం పథకానికి రూ.9,407 కోట్లు కేటాయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కూటమి నేతలతో టెలీ కాన్ఫరెన్స్ లో ఈ పథకం స్కూల్స్ ప్రారంభానికి ముందే అమలు చేస్తామని చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఇదే సమయంలో... ఇప్పటికే ఈ పథకం అమలుకు సంబంధించి లబ్ధిదారుల సంఖ్యపై ఒక అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది. మరోపక్క... ఈ పథకం అమలు విషయంలో కొన్ని విధి విధానాలను విధానాలను రూపొందించుకోవాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ఈ విధానాలను తప్పనిసరిగా పాటించాలని ఆలోచిస్తుంది. అందులో భాగంగా విద్యార్థులకు తప్పనిసరిగా 75% హాజరు ఉండాలనే నిబంధన కొనసాగనుందని అంటున్నారు. ఇదే సమయంలో.. ఆదాయపు పన్ను చెల్లింపు దారులు, వైట్ రేషన్ కార్డు లేనివారు, 300 యూనిట్ల కంటే ఎక్కువ విద్యుత్ వినియోగించేవారు, కారు కలిగి ఉన్నవారికి ఈ పథకం అందించే విషయంలో అధికారికంగా క్లారిటీ రావాల్సి ఉంది. గత ప్రభుత్వం పై నిబంధన మొత్తాన్ని అనుసరించి అమ్మబడి అమలు చేసింది. విద్యుత్ బిల్లు 300 యూనిట్లు దాటితే పథకానికి అనర్హులుగా ప్రకటించారు. దీనివల్ల చాలామంది ఈ పథగానికి దూరమయ్యారు. గత ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలను పక్కాగా అమలు చేయడం వల్ల అనేకమంది పేద విద్యార్థులు కూడా అమ్మ ఒడికి అప్పట్లో దూరమయ్యారని ఆరోపణలు వచ్చాయి. ఇలాంటి కఠిన నిబంధన వల్ల అనేకమంది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న. విద్యార్థులు దూరమయ్యే అవకాశం ఉంది.

## అందరి సహకారంతోనే శంకర్ విలాస్ ఆర్వోబీ నిర్మాణం

**తనను కలిసిన స్టేక్ హోల్డర్స్‌తో ఎమ్మెల్యే నసీర్**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న శంకర్ విలాస్ ఆర్వోబీ నిర్మాణానికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన స్టేక్ హెూల్డర్స్ ఎమ్మెల్యే నసీర్ ను కలిశారు. శంకర్ విలాస్ ఆర్వోబీ నిర్మాణం సందర్భంగా తమకు ఎదురవుతున్న సమస్యల గురించి చర్చించారు. ప్రభుత్వపరంగా సహకారం అందించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ సుమారు 30 ఏళ్లగా గుంటూరు జిల్లా ప్రజల కల శంకర్ విలాస్ ఆర్వోబీ నిర్మాణమని, దీనిని కూటమి ప్రభుత్వం సాకారం చేస్తోందని తెలిపారు. ఈ క్రమంలో ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని కోరారు. నేడు జరగబోయే శంకర్ విలాస్ ఆర్వోబీ శంకుస్థాపనను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# డాక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు ఆదర్శప్రాయులు

## - మానవత స్వచ్ఛంద సేవా సంస్థ

**గుంటూరు మేజర్ న్యూస్ :**

గత 90 నెలలుగా టొబాకో బోర్డులో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా పనిచేస్తూ వ్యక్తిత్వ వికాస నిపుణులుగా నిబద్ధత, నిజాయితీ గల సీనియర్ ఐఏఎస్ అధికారిగా డా. అద్దంకి శ్రీధర్ బాబు విశిష్ట కృషి చేశారని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఛైర్మన్ పావు లూరి రమేష్ పేర్కొన్నారు. ఈనెల 6వ తేదీ మంగళవారం ఉదయం గుంటూరులోని జ్యోతి నిలయం హాలులో డా.అద్దంకి శ్రీధర్ బాబుకి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అభినందన సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. డా॥అద్దంకి శ్రీధర్ బాబు టొబాకో బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా పనిచేసి ఉత్తరా ఖండ్ రాష్ట్రానికి బదిలీ అయిన సందర్భంగా ఘనంగా వీడ్కోలు సభను నిర్వహించారు. మానవత ఛైర్మన్ పావులూరి రమేష్ ప్రసంగిస్తూ డా॥ అద్దంకి శ్రీధర్ బాబు టొబాకో బోర్డును రైతుల పాలిట కల్పవృక్షంగా మార్చినారని, పొగాకు రైతుల సమస్యలను అర్థం చేసుకొని పరిష్కార మార్గాలను అధ్యయనం చేసేవారని తెలిపారు. బ్యాంక్ ఉద్యోగిగా ప్రారంభమై ఐపీఎస్ అధికారిగా, ఐఎఎస్ అధికారిగా ఎదుగుతూ సమాజానికి రోల్ మోడల్ గా డాక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు మారారని తెలిపారు. విద్యాసంస్థలలో విద్యార్థులకు సరైన త్రోవ చూపిస్తూ వ్యక్తిత్వ వికాస నిపుణులుగా లక్షలాది మంది విద్యార్థులను ప్రభావితం చేశారన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ నేడు బ్యూరోక్రసీ అధికార పార్టీ నేతల జోక్యంతో శక్తివంతంగా పనిచేయలేక పోతుందని, అవినీతిమ యంగా మారిందని, ఇలాంటి పరిస్థితు లలో డాక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు నిజాయితీతో, నిబద్ధతో అవినీతి రహితంగా కృషి చేయడం అభినందనీయమన్నారు.

డా.అద్దంకి శ్రీధర్ బాబు యువ విద్యార్థులలో ఉత్తేజాన్ని కలిగించడానికి రచించిన మీరూ శ్రీలు అనే గ్రంథం వేలాది మంది విద్యార్థుల్లో పెను మార్పులు తీసుకొచ్చిందన్నారు. డాక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు, ఎస్.ఆర్.శంకరన్‌ని ఆదర్శంగా తీసుకొని ఆంధ్రప్రదేశ్‌కు మంచి పేరు ప్రతిష్టలు తీసుకొస్తారని ఆశించారు. సీనియర్ ఐఏఎస్ అధికారి డా.అద్దంకి శ్రీధర్ బాబు ప్రసంగిస్తూ విద్యార్థులు నిరంతరం అధ్యయనం చేయా లని గమ్యాలను, లక్ష్యాలను రూపొందించుకుని వాటి సాధన




కోసం ఇష్టపడి చదవాలన్నారు. విద్యతో పాటు జనరల్ నాలెడ్జ్ ను పెంచు కుంటూ, డిబేటింగ్, వ్యాసరచన లాంటి పోటీలలో పాల్గొనాలని తెలిపారు. స్వయంకృషితో ఎదిగిన మహనీయుల జీవితాలను అధ్యయనం చేయాలన్నారు. నా తండ్రి స్ఫూర్తితో, ప్రేరణతో ఈ స్థాయికి ఎదిగానని వివరించారు. ప్రతిరోజు కనీసం 6 గంటల పాటు ఏకాగ్రతతో చదవాలని కోరారు. ఏదైనా సాధించగలమనే విశ్వాసంతో ప్రతి అడుగు ముందుకు వెయ్యాలని కోరారు. సెంటర్ ఫర్ సోషల్ సైకాలజీ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ ఎన్. అరవింద్ ప్రసంగిస్తూ డా. అద్దంకి శ్రీధర్ బాబును ఆదర్శంగా తీసుకుని ప్రతి విద్యార్థి అడుగులు వేయాలన్నారు. స్టెప్ ప్రెసిడెంట్ ప్రత్యూష సుబ్బారావు ప్రసంగిస్తూ స్టెప్, మానవత సంయుక్త ఆధ్వర్యంలో స్పోకెన్ ఇంగ్లీష్, వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమం మే 30వ తేదీ వరకు గుంటూరులోని బ్రాడీపేట 6/9 జ్యోతి నిలయంలో ఉచితంగా నిర్వహిస్తున్నామని నేడు డాక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు చేసిన ప్రసంగం విద్యార్థులను ఉత్తేజపరుస్తూ, ఉత్సాహపరుస్తూ ఆలోచింప చేసిందన్నారు. జిడిఎస్ఎస్డబ్ల్యుఎస్, సెంటర్ ఫర్ సోషల్ సైకాలజీ, మానవత, స్టెప్ సంస్థల నేతలు డాక్టర్ అద్దంకి శ్రీధర్ బాబును ఘనంగా సత్కరించారు. శాలువ కప్పి మేమెంటో అందించి అభినందిం చారు. ఈ కార్యక్రమంలో ఉప్పల సాంబశివరావు, బి.ఎన్. మిత్ర, హర్ష, టి. ధనుంజయ రెడ్డి, నల్లమోతు సాంబశివరావు, బాలకృష్ణ చౌదరి, టొబాకో బోర్డు అధికారులు పాల్గొన్నారు. దాదాపు 500 మంది విద్యార్థినీ విద్యార్థులు డాక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు చేసిన ప్రసంగాన్ని శ్రద్ధగా విని, ఉత్తేజం పొందారు.

# యు.పి.యస్.సి లో ర్యాంకు సాధించిన చల్లా పవన్ కళ్యాణ్ ఆదర్శప్రాయుడు

## - నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర



**గుంటూరునగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

యు.పి.యస్.సి (యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్) సివిల్స్ నందు జాతీయ స్థాయిలో 146 వరకు సాధించిన చల్లా పవన్ కళ్యాణ్ ను శాలువా బోకేతో మంగళ వారం నగరపాలక సంస్థ మేయర్ ఛాంబర్ నందు సత్కరించి నగర మేయర్ కోవెల మూడి రవీంద్ర అభినందించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గుంటూరు నగరానికి చెందిన చల్లా పవన్ కళ్యాణ్ యు.పి.యస్.సి (యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్) సివిల్స్ నందు జాతీయ స్థాయిలో 146వ ర్యాంకు సాధించటం ఎంతో అభినందనీ యమన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఉద్యోగులు నిత్యం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ఉంటారని, వారు కుల,మత, పార్టీలకతీతంగా పేద ప్రజలకు న్యాయం జరిగేలా పనిచేయాలన్నారు. నేటి యువత చల్లా పవన్ కళ్యాణ్ ను ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా రమేష్, కసుకర్తి హనుమంతరావు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్షలు తప్పనిసరి

## - ఏవో సుగుణా బేగం

నూజెండ్ల మేజర్ న్యూస్: భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగా సిఫారసు చేసిన రసాయనిక ఎరువుల మోతాదును రైతులు వినియోగించాలని మండల వ్యవసాయ అధికారి సుగుణా బేగం తెలిపారు. మండలంలోని ఐనవోలు, చింతల చెరువు రైతు సేవా కేంద్రాల పరిధిలో చేపడుతున్న మట్టి నమూనా సేకరణ కార్యక్రమంను ఏవో పర్యవేక్షిం చారు. మండలంలో 840 మట్టి నమూనా లను సేకరించి భూసార పరీక్షా ప్రయోగశాల కేంద్రానికి పంపించడం జరుగుతుందన్నారు. సేకరించిన నమూనాలలో ప్రయోగశాలలో పరీక్ష అనంతరం ఉదజని సూచిక, లవణ పరిమాణం, సేంద్రీయ కర్బనం, లభ్య నత్రజని, భాస్వరం, పొటాషియం మరియు సూక్ష్మ పోషకాలు స్థాయి ఎలా ఉన్నదో నిర్ధారిస్తూ ఉన్న సమాచారంతో కూడిన నేల ఆరోగ్య పత్రం (సాయిల్ హెల్త్ కార్డు)ను రైతులకు అందజేయునట్లు తెలిపారు. భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగా సమస్యాత్మక నేలలకు సూక్ష్మ పోషకాలను రాయితీపై పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ క్షేత్ర సందర్శనలో గ్రామ వ్యవసాయ సహాయకులు వై.గోపి, మణికంఠ, రైతులు తదితరులు పాల్గొన్నారు.





# ఇండస్ట్రియల్ కార్మికులకు న్యాయ అవగాహన సదస్సు

**సత్తెనపల్లి మేజర్ న్యూస్:**

సత్తెనపల్లి మండల న్యాయ సేవాధికార కమిటీ ఛైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి వి.విజయ్‌కుమార్ రెడ్డి ఆదేశాల ప్రకారం మే1 నుండి 7 వరకు గల కార్మిక వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా సత్తెనపల్లి టౌన్, ఇండస్ట్రియల్ ఎస్టేట్ పార్క్‌లో గల శ్రీ వల్లి నేషనల్ రూఫింగ్ కంపెనీలో కార్మిక వారోత్సవాలు. ఈ సందర్భంగా సత్తెనపల్లి మండల న్యాయ సేవా సంస్థ కార్మికశాఖ సంయుక్తంగా ఇండస్ట్రియల్ కార్మికులకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పారా లీగల్ వాలంటీర్ షేక్ ఖాజావలి మాట్లాడుతూ పనికి తగిన వేతనం ఇవ్వా లని, పని ప్రదేశాల్లో భద్రత కల్పించాలని కోరారు ఇతర కార్మిక చట్టాలపై అవగాహన కల్పించారు. కార్మిక శాఖ ఉద్యోగి శ్రీనివాస్ రెడ్డి మాట్లా డుతూ కార్మికశాఖ ఇచ్చే లేబర్ కార్డులు వల్ల ప్రయోజనాలు, ప్రమాదం జరిగినప్పుడు



ఇన్సూరెన్స్ ఏ విధంగా వస్తుంది, కర్మాగార కార్మికులు తీసుకోవలసిన జాగ్రత్తలు, మండల న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం ఏ విధంగా అందుతుంది మొదలైన విషయాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ అధినేత దేవిశెట్టి శరత్ చంద్ర కుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### జూలకల్లు గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించిన

## డి.ఎస్.పి హనుమంతరావు

పిడుగురాళ్ల మేజర్ న్యూస్: గురజాల పోలీస్ డివిజన్ పరిధిలో పిడుగురాళ్ల మండలం జూలకల్లు గ్రామం నందు మంగళవారం ఉదయం పిడుగురాళ్ల సర్కిల్ ఆధ్వర్యంలో కార్డాన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. సందర్భంగా ఆయన డీఎస్పీ హనుమంత రావు మాట్లాడుతూ జూలకల్లు గ్రామంలో గత కొంతకాలంగా రాజకీయ కక్షలతో గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కార్డాన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. గతంలో ఈ గ్రామంలో నక్సలిజం, ఫ్యాక్షనిజం, బాంబుల సంస్కృతి నడిచిందన్నారు. పాత కక్షలు, రాజకీయ కక్షలు, పొలం కక్షలు నేపథ్యంలో గ్రామస్తులు ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవటం జరుగుతుందన్నారు. ఇటువంటి వారిని కొంతమందిని గుర్తించి బైండోవర్ చేయడం జరిగిందన్నారు. ఉదయం 5గం॥ నుంచి ఇంటి ఇంటికి తనిఖీలు చేయగా ఏ విధమైన పత్రములు లేని 30 ద్విచక్రవాహనాల ను గ్రామస్థులు వినియోగించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా, కొడవళ్ళు, ఎరుకల కొడవళ్ళు, గొడ్డళ్ళు,గడ్డపారాలు వంటి ఆయుధాలు లభించి నట్లు తెలిపారు.

# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

## -సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ



తాడేపల్లి, మేజర్ న్యూస్:రాష్ట్ర వ్యాప్తంగా ఈదురు గాలులు వడగండ్ల వాన ఫలితంగా 15 వేల ఎకరాల్లో పంటలు నష్టపోయాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. మంగళవారం ఆయన మంగళగిరి – తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోనికుంచనపల్లిలో అకాల వర్షానికి దెబ్బతిన్న పంట పొలాలను ఆ పార్టీ నేతలతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కె.రామకృష్ణ మాట్లాడుతూ...అకాల వర్షాలకు పశ్చిమ గోదావరి, నంద్యాల,కాకినాడ, సత్యసాయి, కృష్ణ,ఏలూరు, ఎన్టీఆర్ జిల్లా, తిరుపతి జిల్లాల్లో పెద్ద ఎత్తున పంటలు నష్ట పోయాయని అన్నారు. ప్రభుత్వం చెబుతున్న లెక్కల ప్రకారం 15 వేల ఎకరాల్లో వరి, మొక్కజొన్న పంటలకు నష్టం జరిగిందని, అలాగే మరో రెండువేల ఎకరాల ఉద్యాన పంటలు దెబ్బ తిన్నాయని స్వయానా ప్రభుత్వమే ప్రకటించిందన్నారు. 24 గంటల్లో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, రైతులను మానవతా దృక్పథంతో ఆదుకోవాలని సీఎం చంద్రబాబు ప్రకటించారని, అయితే ఆయన నివాసం నుండి మూడు కిలోమీటర్ల దూరంలో తీవ్రంగా పంటలు నష్టం జరిగితే ఏ ఒక్క అధికారి కూడా వచ్చి ఇప్పటి వరకు పంటలను పరిశీలించకపోవడం ఏమిటని ప్రశ్నించారు.పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రైతుల దగ్గర నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని, తడిసిన ధాన్యం కూడా కొనుగోలు చేస్తున్నామని చెబుతున్నారని, ముఖ్యమంత్రి, మంత్రులు చెబుతున్న మాటలకు గ్రౌండ్ లెవెల్ లో జరుగుతున్న పనులకు ఎటువంటి పొంతన లేదని అన్నారు. గత ఎన్నికల్లో రైతులందరూ చంద్రబాబు నాయుడు కి మద్దతు తెలిపి ఓట్లు వేశారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతున్నా రైతులకు మీరు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులకు అన్నదాత సుఖీభవ అనే పథకం ఇప్పటివరకు అమలు చేయలేదని, డబ్బులు రైతుల ఖాతాలో వేయలేదని అన్నారు. ముఖ్యమంత్రి వెంటనే స్పందించి పంట నష్టపోయిన ప్రాంతాలకు అధికారులను పంపించి పంట నష్టాన్ని అంచనా వేయించి నష్టపరిహారం వెంటనే చెల్లించాలని కోరారు. ఉద్యానవన పంటలు వేయాలంటే రైతులు ఎకరాకు 1లక్ష రూపాయల వరకు పెట్టుబడి పెడుతున్నారని అన్నారు. రైతులు పెట్టుబడి పెట్టి పండించిన పంటలు నష్టపోయిన తరుణంలో నష్ట పరిహారం వెంటనే చెల్లించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని అన్నారు. ముఖ్యంగా కౌలు రైతులు చాలామంది ఉన్నారని. వారు భూమి కౌలు కట్టి పంటలు పండించేందుకు పెట్టుబడి పెట్టి ఇవన్నీ చేస్తే ఆఖరికి గాలి వానలు వచ్చి రైతు లకు నష్టం కలిగించాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమల య్య, సిపిఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సహాయ కార్యదర్శులు కంచర్ల కాశయ్య, యాం ప్లగడ్డ వెంకటేశ్వరరావు, మంగళగిరి మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, తాడేపల్లి ప్రాంత సహాయ కార్యదర్శులు తుడిమెల్ల వెంకటయ్య, మునునూర్ సుహాస్, గుంటక సాంబిరెడ్డి, జవ్వాది సాంబశివరావు, కూరపాటి సింగయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు అభివృద్ధిపై కూటమి ముద్ర ఉండేలా పనిచేయండి

## - నగర మేయర్‌కు సీఎం చంద్రబాబు సూచన




**గుంటూరునగర పాలక సంస్థ, మేజర్ న్యూస్:**

రాష్ట్ర రాజధాని అమరావతిలో భాగమైన గుంటూరు నగరాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని, కూటమి ఆధ్వర్యంలో గుంటూరు నగరాభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం రాత్రి నగర మేయర్ కోవెలమూడి రవీంద్రతో కలిసి కూటమి కార్పొరేటర్లు ఈరంటి వరప్రసాద్, నిమ్మల వెంకటరమణ, షేక్ మీరావలి ముఖ్యమంత్రిని ఉండవల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ నగర ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నగరాభివృద్ధికి కూటమి ఆధ్వర్యంలో కృషి చేయాలన్నారు. గుంటూరు నగరాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

# అలెంబిక్ ఫార్మస్యూటికల్స్ వర్చువల్ క్యాంపస్ ప్లేస్ మెంట్ డ్రైవ్- 2కె25 కు విశేష స్పందన

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :**





స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో మంగళవారం అలెంబిక్ ఫార్మా సుటికల్స్ లిమిటెడ్ వారు నిర్వహించిన వర్చ్యువల్ క్యాంపస్ ప్లేస్ మెంట్ డ్రైవ్–2కె25 ఇంటర్వ్యూలకు తమ కళాశాల నుంచి 50 మంది విద్యార్థులు హాజరైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలిపారు. ఈ కార్యక్రమానికి అలెంబిక్ ఫార్మాసు



టికల్స్ లిమిటెడ్ హెచ్. ఆర్ మేనేజర్స్ ఫహీం షేక్, శ్రీధర్ విద్యా ర్థులకు మెడికల్ రిప్రజంటేటివ్ ఉద్యోగాల కొరకు ఆన్ లైన్ ద్వారా ఇంటర్వ్యూ నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కార్యదర్శి డాక్టర్ ఎస్. మధుసూదనరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి. సీతారామయ్య , డాక్టర్ ఎ. ప్రత్యూష, ప్లేస్ మెంట్ సెల్ కో ఆర్డినేటర్ డాక్టర్ డి. బ్రహ్మ శ్రీనివాస రావు, సభ్యులు పాల్గొన్నారు.

# పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే డా. అరవింద బాబు

**నరసరావుపేట మేజర్ న్యూస్:**

నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు డా. చదలవాడ అరవింద బాబు పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ కృష్ణ తేజను కలిశారు. నియోజకవర్గ పరిధిలోని గ్రామాలలో ఉన్నటు వంటి బీటీ రోడ్ మరియు సీసీ రోడ్లు పలు సమస్యలను ఎమ్మెల్యే





వారికి తెలిపారు సమస్యల పరిష్కారల గురించి చర్చించారు పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ సానుకూలంగా స్పందించి సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు అనంతరం న్ ర్ ఈ జి ఏ డైరెక్టర్ షణ్ముఖను కలిసి 2015 నుండి 2019 వరకు పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలనీ ఎమ్మెల్యే కోరారు వారితో పార్టీ నాయకులు ఉన్నారు.

# బాలికల కోసమే కిషోరీ వికాసం

- ప్రత్యేక కార్యక్రమనికి శ్రీకారం
- 11 నుంచి 18 సంవత్సరాల బాలికల కోసం ప్రత్యేకం






**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :**

ప్రస్తుత కాలం లో ఆడ పిల్లల మీద మోసాలు అధిక మయ్యాయి. ముఖ్యంగా బాలికల మీద బాల్య వివాహాలు, ప్రేమ పేరుతో మోసం చేయటం వంటి ఉదంతాలు వెలుగు లోకి వచ్చాయి. అందువలన మన రాష్ట్ర ప్రభుత్వం బాలికలకు ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించేందుకు 11 నుంచి 18 సంవత్సరాలు మధ్య వుండే బాలికల కోసం కిషోరీ వికాసం అనే ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగం గా మంగళవారం సత్తెనపల్లి 25వ వార్డ్ అంగన్వాడి కేంద్రం నందు ఋతుక్రమం – పరిశుభ్రత, లైంగిక విద్య అనే అంశం మీద కిశోరీ బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్స్ పి ప్రమీల, ఎస్ స్వర్ణలత, ఎం రాచేల్ ఈలీన్, ఏ ఎన్ ఎం లు ఎం. శాంత కుమారి, ఎం. దీవెన కుమారి, ఎ. భానుమతి, షేక్ నజ్మా, కిశోర బాలికలు పాల్గొన్నారు.

# సత్తెనపల్లి మండలంలోని పలు మద్యం షాపుల తనిఖీలు

**సత్తెనపల్లి మేజర్ న్యూస్:**



మండలంలోని ధూళిపాళ్ల, నంది గామ, ఫణిదం గ్రామాలలో ఉన్న ప్రైవేటు మద్యం షాపులలో మంగళవారం సత్తెన పల్లి ఎక్సైజ్ సీఐ పి. విజయ్ కుమార్, ఎస్ ఐ కె.నాగలక్ష్మీ, సిబ్బంది ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో షాపు సేల్స్ మెన్‌కు పలు సూచనలు చేశారు. ఎంఆర్పి ధరకే మద్యం అమ్మాలని, ఎకౌంటు రిజిస్టర్స్ అప్డేట్ చేయాలని, ఎమ్మార్పీ ధరల పట్టికను ప్రదర్శించాలని, బెల్ట్ షాపులు నిర్వహించరాదని ఆదేశించారు. నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

# స్విమ్మింగ్ పూల్‌లో వేసవి శిక్షణకు పగడ్బందీ ఏర్పాట్లు

## - నగర కమిషనర్ శ్రీనివాసులు



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్:**
గుంటూరు నగరపాలక సంస్థ ఎన్టీఆర్ మున్సిపల్ స్విమ్మింగ్ పూల్ కు వేసవి శిక్షణ క్యాంప్ దృష్ట్యా అధిక సంఖ్యలో విద్యార్థులు హాజరవుతున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. మంగళవారం కమిషనర్ శ్యామల నగర్ మెయిన్ రోడ్ లోని స్విమ్మింగ్ పూల్ ని పరిశీలించి సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత క్యాంప్ కి ఎంత మంది వస్తున్నారు, నీటి నాణ్యతపై స్విమ్మర్లు, తల్లిదండ్రులను అడిగి తెలుసుకొని, మాట్లాడుతూ పూల్ ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా నిర్వహించాలని, లైటింగ్, నీటి ఫిల్టరేషన్ ఎప్పటికప్పుడు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే ప్రథమ చికిత్స కిట్ ని అందుబాటులో ఉంచాలన్నారు. ప్రస్తుతం స్విమ్మింగ్ పూల్‌కి అధిక సంఖ్యలో ప్రజలు వస్తున్నారని, మరో పూల్ ఏర్పాటుకు డిమాండ్ ఉన్నందున తగినక్ చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం శ్యామల నగర్, వెంకటరమణ కాలనీ, పట్టాభిపురం ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించి, రోడ్ల పక్కన వ్యర్థాలు వేయకుండా ప్రజారోగ్య అధికారులు ప్రత్యేక దృష్టి సారించా లన్నారు. రోడ్ల మీద, డ్రైన్లలో వ్యర్థాలు వేసే వారిని గుర్తించి భారీ మొత్తంలో అపరాధ రుసుం విధించాలని, కమర్షియల్ సంస్థలను సీజ్ చేయాలని ప్రజారోగ్య అధికారులకు స్పష్టం చేశారు. పర్యటనలో కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్, బయాల జీస్ట్ రామారావు, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నేడు సత్తెనపల్లి నియోజకవర్గంలో మంత్రి జనార్ధన్ రెడ్డి పర్యటన..



సత్తెనపల్లి మేజర్ న్యూస్: నియోజకవర్గం లో రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రివర్యులు బీసీ జనార్ధన్ రెడ్డి బుధవారం పర్యటించనున్నారు. రాజుపాలెం మండలం, రెడ్డిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన నేషనల్ హైవే (ఎన్ హెచ్-167 ఎజి)కు సంబంధించిన నాలుగు లైన్ల పనులకు శంఖుస్థాపన చేయనున్నారు. పేరేచెర్ల - కొండమోడు నాలుగు లైన్‌ల విస్తరణ పనులను ప్రారంభించడానికి మంత్రివర్యులు జనార్ధన్ రెడ్డి రానున్నారని కార్యాలయ వర్గాలు పేర్కొన్నాయి. బుధవారం సాయంత్రం సత్తెనపల్లి చేరుకుని, అక్కడ నుంచి రెడ్డిగూడెం వద్ద ఏర్పాటు చేసిన శంఖుస్థాపన మహోత్సవంలో మంత్రి పాల్గొని, పనులను ప్రారంభిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీనారాయణ, యరపతినేని శ్రీనివాసరావు భాష్యం ప్రవీణ్, తెనాలి శ్రావణ్ కుమార్ పాల్గొంటారని, కావున నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## మృతి చెందిన ఇర్ల సుబ్బులమ్మ భౌతికకాయాన్ని సందర్శించిన మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



**నరసరావుపేట మేజర్ న్యూస్:**
నియోజకవర్గం రొంపిచర్ల మండలం అరెపల్లి ముప్పాళ్ళ గ్రామానికి చెందిన ఇర్ల సుబ్బులమ్మ భౌతికకాయానికి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పూలమాల వేసి, నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రొంపిచర్ల మండల కన్వీనర్ కురగంటి శ్రీనివాసరెడ్డి , రొంపిచర్ల మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పచ్చవ రవీంద్ర బాబు, పొనుగోటి వెంకట్రావు, గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారా పై బెల్ట్ తీసిన ఎక్సైజ్ సీఐ వెంకటేశ్వర్లు



**బొల్లాపల్లి, మేజర్ న్యూస్:**
ఈపూర్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజు స్టేషన్ పరిధిలో బొల్లాపల్లి మండలం లో నాటు సారాయి సంబంధిత నేరముల నివారణ లో భాగంగా ఈ రోజు ప్రకాశం జిల్లా, పల్నాడు జిల్లా సరిహద్దు ప్రాంతం లో ఆకస్మికంగా తనిఖీ లు నిర్వహించడం, వాహనాలు తనిఖీ చేయడం జరిగింది. అనంతరం సరిహద్దు గ్రామం అయిన గుట్లపల్లె లో తిరిగి గ్రామస్తులు తో మాట్లాడి నాటు సారాయి సంబంధించిన నేరముల గురించి ఎలాంటి సమాచారం వున్న తెలుపవలసింది గా కోరడమైనది. ఈ సందర్భంగా ఈపూరు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజు ఇన్స్పెక్టర్ డి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో 08 అక్రమ మద్యం కేసులు నమోదు చేయడం జరిగింది అని, అలాగే నూతన మద్యం పాలసీ వొచ్చినప్పటి నుండి ప్రోహిబిషన్ మరియు ఎక్సైజు సంబంధించిన నేరముల మీద బొల్లపల్లి మండలం లో 18, ఈపూరు మండలం లో 20, రొంపిచర్ల మండలం లో 20 కేసులు నమోదు చేసి 103 లీటర్లు మద్యం సీజ్ చేయడం జరిగింది. కల్లు లో ఎటువంటి కల్తీ జరగకుండా నివారించడం కోసం కల్లు శాంపిల్ లు తీసి రసాయనిక పరీక్షకు పంపడం జరిగింది. అలాగే నవోదయం 2 లో భాగంగా నాటు సారాయి కి వ్యతిరేకంగా గ్రామ కమిటీ లు, మండల కమిటీ ఏర్పాటు చేసి అవగాహనా సదస్సులు జరపడం జరిగింది. ఈపూరు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజు సర్కిల్ పరిధి లో నాటు సారాయి, అక్రమ మద్యం, మాధక ద్రవ్యాలు మొదలగు నేరము ల గురించి ఎలాంటి సమాచారం వున్నా తెలుపగలరు, వివరాలు గొప్యం గా ఉంచడం జరుగుతుంది.



## లక్ష్యసాధనలో అలుపెరుగని పోరాటం చేయండి

### - జడ్పీ చైర్మన్ క్రిస్టినా విద్యార్థులకు పిలుపు



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:**
జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినిలు పదో తరగతి లో మంచి మార్కులు సాధించడం అభినందనీయమని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెరహెని క్రిస్టినా పేర్కొన్నారు. కొల్లిపర మండలం మున్నంగి జిల్లా పరిషత్ హై స్కూల్ కు చెందిన ముగ్గురు విద్యార్థినిలు ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన సందర్భంగా మంగళవారం జిల్లా పరిషత్తు క్యాంపు కార్యాలయంలో జెడ్పీ చైర్మన్ క్రిస్టినాను కలిశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ హై స్కూల్ లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన చొక్కా జీవన్ 587, నలుకుర్తి సుచరిత 583, మున్నంగి మహిమ 580లను, చైర్మన్ శాలువాలతో సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థినిలు భవిష్యత్తులో తాము ఎన్నుకున్న లక్ష్యాన్ని సాధిం చాలని కోరారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సహకారంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చైర్మన్ ఆకాంక్షించారు. అదేవిధంగా విద్యార్థినులకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను విద్యార్థినిల తల్లిదండ్రులను చైర్మన్ అభినందించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్ ఎం, పి. అప్పారావు, ఉపాధ్యాయులు పి. సాంబశివ రావు వి. నాగవరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## బాలికలు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకోవాలి



**తెనాలి, మేజర్ న్యూస్**
బాలికలు తమ హక్కులపై అవగాహన కల్గి ఉండాల్సిన అవసరం ఉందని సీడీపీవో డాక్టర్ ఎం సునీత పేర్కొ న్నారు. పట్టణంలోని 22 వ వార్డులో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం కిశోర వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిశోర బాలికలు ఋతుస్రావ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియ చేశారు. తమ హక్కులతో పాటు సమస్యలు, వ్యవస్థలపై అవగాహన,లైంగిక విద్యపై అవగాహన కల్గి ఉండాలని సూచించారు. సూపర్వైజర్ నాగమణి మాట్లాడుతూ కిశోర బాలికలు తీసుకోవాల్సిన ఆహార వివరాలను తెలియ చేశారు. కార్యక్రమంలో అజయ్ కుమార్, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

# పిల్లల్లో ప్రాథమిక తల్లితండ్రులు జాగ్రత్తలు తీసుకోండి

**తెనాలి, మేజర్ న్యూస్ :**

స్థానిక కొత్తపేట పాత ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలోని ఉప వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో మంగళవారం ఆషాడే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానుద్దేశించి ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఈరుగుల అన్నపూర్ణ మాట్లాడుతూ పిల్లల్లో ప్రాథమిక దశలలో తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. ఈ ఆశ యాప్స్ మరియు ఆశా రికార్డ్స్ యొక్క నిర్వహణ గర్భిణీ నిర్ధారణ పరీక్షలకిట్స్ వాడే విధానము అర్హులైన దంపతులతో చర్చించవలసిన అంశాలు రక్తహీనత రాకుండా పంపిణీ చేయవలసిన ఐరన్ ఫోలిక్ మాత్రల యొక్క ప్రాముఖ్యత తెలియచేసారు. పిల్లలలో విటమిన్ ఏ ద్రావణం యొక్క మోతాదులు మరియు కాలక్రమ పట్టిక అర్బన్ హెల్త్ శానిటేషన్ అండ్ న్యూట్రిషన్ డే యొక్క ప్రాముఖ్యత తదితర అంశాలను గురించి వివరించారు. గుంటూరు రమేష్ హాస్పటల్ సంబంధించిన గైనకాలజిస్ట్ డాక్టర్ అనురాధ మాట్లాడుతున్న గర్భిణీ స్త్రీలు ఉండే ప్రమాదకర లక్షణాలు వాటి గుర్తింపు తీసుకోవలసిన జాగ్రత్త చర్యలు వివరించారు. అనంతరం ఆరోగ్య విస్తరణాధికారి అందెబాల చంద్రమౌళి మాట్లాడుతూ గత మాసంలో ప్రపంచ మలేరియా దినోత్సవం నిర్వహించామని,




అదేవిధంగా ఈ మాసంలో జాతీయడెంగ్యూ దినోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు.

ప్రజలు దోమల పట్ల నీటి నిల్వలు పట్ల కలిగే అనర్ధాలను గురించి అవగాహన కలిగించుకొనుట ద్వారా దోమల ద్వారా వ్యాపించే వివిధ రకాల వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో గుంటూరు రమేష్ హాస్పిటల్ మేనేజర్ శివ సంతోష్, తెనాలి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేసే ఆరోగ్య పర్యవేక్షకులు పాగోలు వెంకటేశ్వరమ్మ, చింతల ప్రసన్నపుష్పలత, వార్డ్ హెల్త్ సెక్రటరీలు ఆషాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ జంట ఆత్మహత్యాయత్నం

## యువకుని మృతి, యువతికి గాయాలు

యడ్లపాడు, మేజర్ న్యూస్: మండలపరిధిలోని కొండ వీడు రెవిన్యూ చౌడవరం గ్రామ శివారులో సోమవారం తెల్ల వారుజామున దారుణ సంఘటన చోటు చేసుకుంది. వివరాల లోకి వెళితే గ్రామానికి చెందిన బీటెక్ మొదటి సంవత్సరం చదివే కొర్నెపాటి తేజ్ (19) కొండపై నుంచి క్వారీ కుంటలో పడి మృతి చెందడం స్థానికుల్లో తీవ్ర కలకలం రేపింది. తేజ్‌తో పాటు ఉన్న మన్యం జిల్లా పార్వతీపురం గ్రామానికి చెందిన కుటుంబం ఇదే గ్రామంలో నివసిస్తున్నారు. సదరు కుటుంబానికి చెందిన యువతి కీర్తన అలియాస్ సమీరా గాయాలతో బయట పడింది. ఇద్దరు మేజర్లే అయినా ఈ ఘటన వెనుక ఎన్నో ప్రశ్నలు తలెత్తిస్తున్నాయి.తేజ్ సోమవారం రాత్రి తన తండ్రితో భోజనం చేసిన అనంతరం స్నేహితులు చందు, కోటితో కలిసి కారులో బయటకు వెళ్లాడు. రాత్రి దాబాలో ఆహారం తీసుకుని తెల్లవారుజామున తేజ్, కీర్తన కలిసి చౌడవరం వెంకటేశ్వర బాలకుటీర్ వెనుకనున్న క్వారీ కొండకు వెళ్లారు. కొద్ది క్షణాల్లోనే తేజ్ 50 అడుగుల ఎత్తు నుంచి క్వారీ కుంటలో పడిపోయాడు. అదే సమయంలో కీర్తన కూడా కొండపై నుంచి కుంటలో పడినప్పటికీ లోతు తక్కువగా ఉన్నవైపు పడటంతో ప్రాణాలతో బయటపడింది.పెద్దలు వీరి ప్రేమను వద్దనడంతో ప్రేమజంట కలిసి దూకిందనే కథనాలు ఒకవైపు వస్తున్నప్పటికీ, తేజ్ మరణంపై అతని తండ్రి మహేష్‌తో పాటు స్థానికులు ఇది ఆత్మహత్య కాదన్న అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయాన్ని మీడియాతో పాటు పోలీసుల దృష్టికి తీసుకెళ్లినట్లు మహేష్ చెబుతున్నారు. కానీ అసలు విషయం ఇంకా తేలలేదు. పోలీసులు తేజ్ స్నేహితులు చందు, కోటిలను అదుపులోకి తీసుకుని విచారణ ప్రారంభించారు. క్వారీలో పడి గాయాలైన కీర్తనను పోలీసులు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చిలకలూరిపేట



రూరల్ సీఐ బి. సుబ్బరాయుడు, ఎడ్లపాడు ఎస్ఐ టి. శివరామకృష్ణ నేతృత్వంలో క్వారీ కుంటలో నీటిని జేసీబీతో ముళ్లకంపను తొలగించి రెండు ట్రాక్టర్ల సాయంతో లోతైన కుంటనీరు తొలగించి తేజ్ మృతదేహాన్ని బయటకు తీశారు. అయితే, సహాయక చర్యల మధ్యలోనే మొదలైన భారీ వర్షం బాధిత కుటుంబాలు, పోలీసులకు తీవ్ర ఇబ్బందిగా మారింది. సాయంత్రానికి నీళ్ల పూర్తిగా తోడించడంతో తేజ్ మృతదేహం బయటపడింది. జరిగిన సంఘటనపై విచిత్ర కథనాలు వెలుగుచూస్తున్నాయి. పెద్దలు తమ ప్రేమను నిరాకరించినందు వల్లనే ప్రేమికులిద్దరు వెళ్లి క్వారీ కుంటలో ఆత్మహత్యకు పాల్పడ్డారా..లేక మరేదైనా ఇతర కారణాలు ఉన్నాయా అనే విషయాలపై పోలీసులు విచారణ చేస్తున్నారు. ప్రేమ, కుట్ర, ప్రమాదం వీటిలో ఏది నిజమో పోలీసులు సమగ్ర విచారణలోనే వెలుగులోకి చూడాల్సి ఉంది.

# పారదర్శకంగా పోలీస్ సిబ్బంది బదిలీలు ప్రక్రియ

## - జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :**

ఎటువంటి సిఫార్సులకు తావులేకుండా, సమన్యాయంగా, పారదర్శకంగా పోలీసు సిబ్బంది బదిలీలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ తెలిపారు. ఒకే పోలీస్ స్టేషన్లో 05 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న కానిస్టేబుల్ నుండి ఏఎస్సై వరకు స్థానచలనం కల్పించినట్లు తెలిపారు. మంగళవారం జిల్లా ఎస్పీ కాన్ఫరెన్స్ హాల్లో ఏఎస్సైలు - 12 మంది, హెడ్ కానిస్టేబుళ్ళు - 27, కానిస్టేబుళ్లు - 27 (మొత్తం - 66) మంది సిబ్బంది బదిలీలు. చేసినట్లు తెలిపారు.అందరూ విధి నిర్వహణ పట్ల శ్రద్ధ కలిగి క్షేత్ర స్థాయిలో ప్రజలకు సేవలందించడానికి అందుబాటులో ఉండాలని సూచన.ఇప్పటి వరకు గ్రామీణ ప్రాంతాల్లోనీ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించిన వారికి వారి అభీష్టం మేరకు పట్టణ ప్రాంతాలకు బదిలీ చేస్తూ ఉత్తర్వుల చేసినట్లు తెలిపారు.ఇప్పటి వరకు పనిచేసిన పోలీస్ స్టేషన్ , పోలీస్ సర్కిల్, పోలీస్ సబ్ డివిజన్ కాకుండా జిల్లాలో మిగిలిన ప్రాంతాలకు ఖాళీలను బట్టి స్థానచలనం చేశామని తెలిపారు.పోలీస్ స్టేషన్ల వారిగా ఉన్న ఖాళీలను బట్టి సీనియారిటీ ఆధారంగా పోలీస్ సిబ్బంది బదిలీలు చేశారు.బదిలీ అయిన సిబ్బంది తమకు కేటాయించిన పోలీస్ స్టేషన్ల పరిధిలోనే కుటుంబంతో నివాసం ఉండాలని సూచన.తద్వారా కుటుంబంతో విలువైన సమయాన్ని గడపడానికి వీలుకలుగుతుందని హితవు పలికారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) జి.వి.రమణమూర్తి, ఏవో అద్దంకి. వెంకటేశ్వర రావు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదిన వేడుకలు

**నరసరావుపేట మేజర్ న్యూస్ :-**

నరసరావుపేట పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదిన వేడుకలో భాగంగా అత్యంత శోభాయమానంగా 102 మంది స్త్రీలచే, 102 కలశములతో ఊరేగింపు జరుగుతున్న సందర్భంగా స్థానిక గడియార స్తంభం సెంటర్ నందు స్వస్థిక్ సూరి (స్వస్థిక్ జనరల్ స్టోర్)దగ్గర అమ్మవారికి పసుపు, కుంకుమ, చీర సమర్పించుతున్నారు. ఉదయం 7:30కు స్వస్తిక్ సూరి మిత్రబృందం ఊరేగింపులో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించదరు. తదుపరి ఉదయం 11-30 నిమిషాలకి వారి షాపు వద్ద భక్తులకు ప్రసాదం పంపిణీ కార్యక్రమం జరుగుతుంది.కావున భక్తులు,ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి అనుగ్రహం పొందాలని స్వస్థిక్ సూరి మిత్రబృందం తెలియజేశారు...

# సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి

**పెదకాకాని,మేజర్ న్యూస్ :-**

ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 20వ,తేదీన దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలకు సమ్మె నోటీసులు అందజేశారు.కార్యక్రమంలో సిఐటి యు నాయకులు జి. రాజ రమేష్, ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ పాలపర్తి ఆదిలక్ష్మి,పి. సుజాత కొండ రాజకుమారి రావినూతల మేరీ రోజు జైపాల్ ఆవాజ్ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వినుకొండలో 'పెనుగొండ' కు ఘన సత్కారం

**- 2024 కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీతకు స్వస్థలంలో అభినందన సభ**

**- హాజరైన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**



వినుకొండ మేజర్ న్యూస్:- ప్రతీష్ఠాత్మక కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు (2024) గ్రహీత, అభ్యుదయ రచయితల సంఘం(అరసం) జాతీయ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది పెనుగొండ లక్ష్మీనారాయణకు ఆయనపుట్టిన గడ్డ అయిన వినుకొండలో ఘన సత్కారం లభించింది. "దీపిక" అనే రచన ద్వారా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును సాధించి వినుకొండ ప్రాంతానికి మరో మారు వన్నెతెచ్చిన" పెనుగొండ"ను వినుకొండ విద్యావంతుల వేదిక వివేక) ఆధ్వర్యంలో సోమవారం రాత్రి స్థానిక గుఱ్ఱం జాషువా కళాప్రాంగణం ఓపెన్ ఆడిటోరియంలో సాహిత్యాభిమానులు, కవులు, కళాకారులు, విద్యావేత్తలు, రాజకీయ ప్రముఖలసమక్షంలో వినుకొండ వీధుల్లో ఊరేగించి, ఘనంగా సత్కరించారు. తొలుత నరసరావుపేటరోడ్డులోని బిక్కిరాములు స్థూపం వద్ద వివేక సభ్యులు "పెనుగొండ"కు ఘన స్వాగతం పలికారు. బిక్కిరాములు స్థూపం వద్ద నివాళులర్పించిన పెనుగొండను ర్యాలీ ప్రదర్శనగా శివయ్యస్థూపం సెంటర్కు తోడ్కొనివెళ్లి శివయ్య స్థూపం పులుపుల వెంకట శివయ్యకు, అనంతరం గుఱ్ఱం జాషువా విగ్రహం వద్ద ఘన నివాళులర్పించిన పెనుగొండ పాదయాత్రగా సాహిత్యాభిమానులతో కలిసి అరుణథియేటర్ వద్ద మాజీ ఎమ్మెల్యేగంగినేని వెంకటేశ్వరరావు విగ్రహానికి పూలమాలలువేసి ఘన నివాళులర్పించి జాషువా కళా ప్రాంగణం వద్ద గుఱ్ఱం జాషువా కాంస్య విగ్రహానికి ఘన నివాళులర్పించి అభినందన సభకు హాజరయ్యారు. అనంతరం నిర్వహించిన వినుకొండ విద్యావంతుల వేదిక సభ్యులు సీనియర్ న్యాయవాదులు సీహెచ్ఎన్ఎల్ మూర్తి సారధ్యంలో, సీనియర్ న్యాయవాది పీజె లూకా అధ్యక్షతన జరిగిన "పెనుగొండ"అభినందన సభలో ఏపీ అసెంబ్లీ చీఫ్ విప్, శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు, ప్రముఖ వక్తలు ప్రసంగించారు. చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు ద్వారా వినుకొండకు గుర్తింపు గౌరవాన్ని తెచ్చిన పెనుగొండ లక్ష్మీనారాయణ వినుకొండ నియోజకవర్గంలోని నూజండ్ల మండల చెరువుకొమ్ముపాలెం గ్రామానికి చెందిన వారు కావటం మనఅదృష్టమన్నారు. పెనుగొండ సాహిత్య రంగంలో చేస్తున్న సేవలను జీవీ కొనియాడారు. పెనుగొండ రచనలు యువతకు ఆదర్శప్రాయమన్నారు. సన్మాన గ్రహీత పెనుగొండ మాట్లాడుతూ కవులు, సాహిత్య వేత్తలకు పుట్టినిల్లయిన వినుకొండ గడ్డపై సత్కారం పొందడం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. నాడు చెప్పులు లేకుండా తాను నడిచిన ఈ పుర వీధుల్లో నేడు కారులో ఊరేగించడం ఆనందంగా ఉందని అందుకే వినుకొండను నేను మరువను, నన్ను వినుకొండ మరువదని చెప్పారు.

### రాజధాని అమరావతిలో

## భూ కేటాయింపులపై కీలక నిర్ణయం

- గెజిటెడ్ అధికారుల నివాస భవనాల నిర్మాణానికి రూ.514 కోట్లు
- పురపాలక శాఖ మంత్రి నారాయణ వెల్లడి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గెజిటెడ్ అధికారుల నివాస భవనాలను రూ. 514 కోట్లతో నిర్మాణం చేపడతామని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి. నారాయణ వెల్లడించారు. వాటిలో అదనపు మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ. 194 కోట్లు మంజూరు చేసేందుకు సీఆర్డీఏ అనుమతి ఇచ్చిందన్నారు. తొమ్మిది టవర్లలో నాన్ గెజిటెడ్ అధికారుల నివాసాలు, మౌలిక సదుపాయాలకు అనుమతి సైతం ఇచ్చిందని తెలిపారు. మంగళవారం జరిగిన సీఆర్డీయే 47వ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అంతకు ముందు జీవోఎం కూడా సమావేశమై.. రాజధానిలో భూ కేటాయింపులపై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అందుకు సంబంధించిన వివరాలను మంత్రి పి నారాయణ వెల్లడించారు. రూ. 517 కోట్లతో టెండర్లకు అనుమతి ఇచ్చిందని చెప్పారు. మొత్తంగా రూ. 1732. 31 కోట్లకు అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. అలాగే 190 ఏంఎల్డీల వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటుకు రూ. 568. 57 కోట్లతో టెండర్ పిలిచామన్నారు. 15 ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. అందుకు రూ. 494 కోట్లతో పనులు చేపట్టేందుకు అనుమతి ఇచ్చిందన్నారు. ఇక 3. 5 కిలోమీటర్ల ఈ3 రోడ్డు ఎలివేటెడ్ రోడ్డుకు సైతం అనుమతి ఇచ్చిందని ఆయన వివరించారు. ఈ 15,13 రహదారులను జాతీయ రహదారికి అనుసంధానం చేసేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. వీటిని రూ.70, రూ.387 కోట్లలో చేపట్టేందుకు అనుమతి ఇచ్చిందని తెలిపారు. జీవోఎంలోనూ వివిధ సంస్థలకు భూ కేటాయింపులు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. అయితే లా యూనివర్సిటీకి 50 ఎకరాలు.. క్వాంటం వ్యాలీకి 50 ఎకరాలు.. బసవ తారకం ఆస్పత్రికి అదనంగా మెడికల్ కాలేజీకి 6 ఎకరాలు కేటాయింపులు చేయాలని నిర్ణయించామని చెప్పారు. గతంలో ఈ సంస్థకు 15 ఎకరాలు కేటాయింపు జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఆదాయపు పన్ను శాఖకు 0.78 ఎకరాలు, రెడ్ క్రాస్ సొసైటీకి 0.78, కోస్టల్ బ్యాంకుకు 0. 40 ఎకరాల కేటాయించామన్నారు. ఐఆర్‌సిటీసికి ఎకరా భూమి కేటాయింపు చేశామని తెలిపారు. ఈ రోజు 7 సంస్థలకు భూ కేటాయింపులను మంత్రుల కమిటీ నిర్ణయించిందన్నారు. గతంలో 64 సంస్థలకు భూ కేటాయింపులు జరిగాయని చెప్పారు. ఇప్పటి వరకూ రాజధాని ప్రాంతంలో 1050 ఎకరాల మేర భూ కేటాయింపులు జరిగాయని మంత్రి పి.నారాయణ వివరించారు.

### అమరావతి ఔటర్ రింగ్ రోడ్ నుండి నిజాంపట్నం వరకు

# నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం



- కలెక్టర్‌లో ప్రజా ప్రతినిధులతో చర్చ
- పాల్గొన్న బాపట్ల కలెక్టర్, ఎంపీ, అధికారులు
- నిజాంపట్నం పోర్ట్ వరకు కొత్త రోడ్ విస్తరణ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నుండి నిజాంపట్నం పోర్ట్ వరకు క్రొత్తగా ( గ్రీన్ ఫీల్డ్ ) నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణంపై స్టేక్ హోల్డర్స్ తో మంగళవారం మధ్యాహ్నం కలక్టరేట్ లోని మినీ శంకరన్‌హాల్‌లో జరిగిన సమావేశంలో గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ , బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, బాపట్ల పార్లమెంట్ సభ్యులు టీ. కృష్ణ ప్రసాద్ , గుంటూరు జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ, వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు, బాపట్ల శాసన సభ్యులు వి.నరేంద్ర వర్మ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, జియంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాపట్ల పార్లమెంట్ సభ్యులు టీ. కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నుండి నిజాంపట్నం పోర్ట్ వరకు క్రొత్తగా ( గ్రీన్ ఫీల్డ్ ) నాలుగు లైన్ల 47.848 కి.మీ రోడ్డు నిర్మాణం వల్ల ఎనలేని ఆర్థిక అభివృద్ధి జరుగుతుందన్నారు. అలాగే లాజిస్టిక్ ఎఫిషియన్సీ పెరుగుతుందన్నారు. ఈ నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి సంబంధిత కేంద్ర మంత్రులతో అనేక దఫాలుగా చర్చించి వారిని ఒప్పించి ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టేందుకు కృషి చేయడం జరిగిందన్నారు. ఈ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి అయితే సూర్యలంక బీచ్ కు , చీరాల బీచ్ తో పాటు అనేక ఆధ్యాత్మిక ప్రదేశాలు మరియు పొన్నూరు లోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం పర్యటకాభివృద్ధి చెందుతుందన్నారు. వైజాగ్ %-% చెన్నయ్ ఇండస్ట్రియల్ కారిడార్ కు మంచి కనెక్టివిటీ ఏర్పడుతుందని వివరించారు. దీనివల్ల నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ కు ఎక్కడా అవరోధం లేకుండా రోడ్డు ఏర్పడడం వల్ల మరింత ఆర్థిక అభివృద్ధి బలోపేతం అవుతుందని వివరించారు. రోడ్డు నిర్మాణ పనులకు అన్ని అనుమతులు పొందిన తరువాత ఆరు మాసాల్లోపు భూ సేకరణ పనులు పూర్తి చేయాలని, అలాగే 18 మాసాల్లోపు రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని తన ఆకాంక్షను తెలుపుతున్నానన్నారు. అనంతరం స్టేక్ హోల్డర్స్ అయిన ఆర్ అండ్ బి, విద్యుచ్ఛక్తి, ఇరిగేషన్, రైల్వే, ఫిషరీస్, అగ్రికల్చర్, పంచాయితీ రాజ్, దేవాదాయ శాఖ, అటవీ శాఖ అధికారులు వారి వారి శాఖలకు సంబంధించి ఏదైనా అంశాలు వుంటే పూర్తి వివరాలతో శుక్రవారం సాయంత్రం లోపు అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ మరియు బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి సూచించారు. వారు అందించిన వివరాలను క్రోడీకరించి ప్రాజెక్టు రిపోర్ట్ తయారు చేసి ఢిల్లీ లోని నేషనల్ హైవే అథారిటీ వారికి పంపి రోడ్డు నిర్మాణానికి అనుమతులు కోరడం జరుగుతుందని తెలిపారు. సమావేశ ప్రారంభంలో రోడ్డు నిర్మాణానికి సంబంధించి పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా నేషనల్ హైవే అథారిటీ అధికారులు వివరించడం జరిగింది. సమావేశంలో ఎన్ హెచ్ ఏ ఐ ప్రాజెక్టు పార్వతీశం, డిఆర్‌ఓ ఎన్.ఎస్.కే. ఖాజావలి, పంచాయితీ రాజ్ ఎస్.ఈ బ్రహ్మయ్య, డిపిఓ నాగసాయి కుమార్, స్టేక్ హోల్డర్స్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో 'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరునా కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య) - బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు - గుంటూరు జిల్లా ఇన్‌చార్జి - సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) - స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
ఎం.ఏడుకొండలు - సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి - సెల్ : 9030880455
జి.హిరణ్మాయి(కన్నల్) - నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి, జిల్లా క్రైమ్ రిపోర్టర్
చెట్టిపోగు కాశి - దాచేపల్లి రిపోర్టర్ - సెల్ : 9963343327
శేషగిరి రాజు - మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి - సెల్ : 8341408201
వై.ఏసుబాబు - గురజాల ఆర్సీ ఇన్‌చార్జి - సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు - సత్తెనపల్లి రిపోర్టర్ - సెల్ : 9866246951
చెవుల రంగారావు - మెడికల్ రిపోర్టర్, గుంటూరు - సెల్ : 9490544635
యం.కృష్ణ - మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి - సెల్ : 9393309149
వి.రవికుమార్ - తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి - సెల్ : 99083 38200
డి. చైతన్య - వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి - సెల్ : 9381968453
ఎస్.కె.రఫీ - చిలకలూరిపేట ఆర్సీ ఇన్‌చార్జి - సెల్ : 99493352147
జి.ఏలియా - ముప్పాళ్ళ రిపోర్టర్ - సెల్ : 9392231959
బి.సాంబశివరావు - రాజుపాలెం రిపోర్టర్ - సెల్ : 9949382676
రమేష్ - దుగ్గిరాల రిపోర్టర్ - సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు - పెదకాకాని రిపోర్టర్ - సెల్ : 9948175840
కె.నాగరాజు - రిపోర్టర్, గుంటూరు - సెల్ : 7799881000
డి.రమేష్ - ఈపూరు రిపోర్టర్ - సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ - నూజెండ్ల రిపోర్టర్ - సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ - శావల్యాపురం రిపోర్టర్ - సెల్ : 7989434737
అక్కిరెడ్డి - నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ - సెల్ : 9849134987
లక్ష్మీనారాయణ - రెంటచింతల రిపోర్టర్ - సెల్ : 800079075
వి.వెంకటరెడ్డి - బొల్లాపల్లి రిపోర్టర్ - సెల్ : 80191 99991
పి.వెంకటేశ్వర్లు - దుర్గి రిపోర్టర్ - సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ - వెల్దుర్తి రిపోర్టర్ - సెల్ : 9912818723
ఎస్.విజయభాస్కర్ - గుంటూరు రిపోర్టర్ - సెల్ : 9440822538
షేక్ నాగూర్ - నకరికల్లు రిపోర్టర్ - సెల్ : 98489 26300
ఎం.కోటేశ్వరరావు - మాచవరం రిపోర్టర్ - సెల్ : 6303775169
సి.హెచ్.ప్రసాద్ - గుంటూరు సిటీ రిపోర్టర్ - సెల్ : 8125309319
పి.ఆనంద్ - వినుకొండ రూరల్ రిపోర్టర్ - సెల్ : 8125125239
జి.బాలాజీ - తాడికొండ రిపోర్టర్ - సెల్ : 9603424824
రమేష్ - నరసరావుపేట రూరల్ రిపోర్టర్ - సెల్ : 7075942600
తేళ్ల రవీంద్రబాబు - గుంటూరు రిపోర్టర్ - సెల్ : 7396234032
డి.మల్లికార్జునరావు - యడ్లపాడు రిపోర్టర్ - సెల్ : 8309237441

"నేటి దినపత్రిక సూర్య"
ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.